తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

## రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :**
మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి గారికి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు



స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ.. మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆందోళన చెందవద్దు యూరియా సమస్య తీరుతుంది..

### సైదాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)
ఆకునూరు గ్రామంలో కేజీబీవి పాఠశాలలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మెంటరీ హాల్ భవన మరమత్తులు మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన 5 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు అనంతరం మహిళా సంఘాలకు

మిగతా8లో

# యూరియా కోసం రైతుల తిప్పలు

**సదాశివ నగర్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
పద్మాజి వాడి X రోడ్ వద్ద రాత్రి వేళలో కూడా రైతులు లైన్ లో నిలబడి పొద్దున్నుంచి రాత్రి వరకు పడిగాపురం కాసినారు. రావడం వల్ల ఎంతో ఇంత ఉపశమనం పొందారు. ఐదు గ్రామాల ప్రజలు మోడ్గం గం ,తిమ్మాజి వాడి, మల్లి పేట్, పద్మజి వాడి ,గ్రామాల ప్రజలు నానా అవస్థ,లు పడ్డారు.



# వివిధ పాఠశాలల బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 11 జనం సాక్షి..**
.టిఎల్ఎం మేళ కార్యక్రమం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది.దీనిలో వివిధ పాఠశాలల నుంచి బోధన అభ్యాసన సామాగ్రి ప్రదర్శించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సబ్జెక్టుకు ఇద్దరు చొప్పున నాగిరెడ్డిపేట్ మండలం నుండి పదిమందిని జిల్లా స్థాయిలో జరిగే టీ.ఎల్.ఎమ్ మేలాకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పాఠశాల లైబ్రరీకి 7 పుస్తకాల చొప్పున మొత్తం 350 పుస్తకాలు 20000/-విలువ విలువ గలవని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.వ్యక్తిగతంగా పుస్తకాలను బహుకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 13న జాతీయ లోక్ అదాలత్ ..

- కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి..
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది..
- రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే..
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి:**
రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మూటపెల్లి వంతెన మరమ్మత్తు పనులు ప్రారంభం



**రాయికల్ సెప్టెంబర్11 (జనం సాక్షి):**మూటపెల్లి గ్రామంలో ఇటీవల వరదల ఉధృతికి దెబ్బ తిన్న తాళ్ల ఒర్రె వంతెన రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమ య్యాయి. ఈ పనులకు సహకరి ంచిన ప్రజా ప్రతినిధులు, అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు వంతెన యొక్క శాశ్వత పరిష్కారం కొరకు తాళ్ల ఒర్రె హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులను శాంక్షన్ చేసే విధంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బెక్కం తిరుపతి, మంద రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, నారాయణ, రమణ, లింగారెడ్డి, రాజారెడ్డి, రాజకుమార్, రాజేందర్, దేవయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు

### ప్రెస్ మీట్‌లో కథలాపూర్ కాంగ్రెస్ మండల్ నాయకులు




**కథలాపూర్, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)** కథలాపూర్ మండల్ కేంద్రంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది.ఇట్టి ప్రెస్ మీట్ లో మండల పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజ్, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం డి అజీమ్, రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యు డు తొట్ల అంజయ్య మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహి స్తున్నటువంటి భారీ బహిరంగ సభ కు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీను పిలుపుమేరకు వేములవాడ నియోజకవర్గ బీసీలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరు కాగలరని తెలిపారు, సీనియర్ నాయకుడు వేలిచాల సత్యనారాయణ, ఆకుల నారాయణ ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు నివారణకు అవగహనే ప్రధాన ఆయుధం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జమం సాక్షి** సైబర్ నేరాల నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారి యర్స్ అందరికీ ఈ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారు అందించిన టీ-షర్టులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, మాట్లాడుతూనేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం.సైబర్ నేరాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం అభివృద్ధి చేసుకోవాలి.ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణుల బృందం ప్రజలకు మార్గదర్శనం చేయా లన్నారు .ప్రజలకు తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. 1930 నంబర్ లేదా %www.cybercrime.gov.in% ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని అన్నారు.సైబర్ నేరాల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకం. మోసానికి గురైన వెంటనే సమాచారం ఇస్తే, డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని. తెలియని వ్యక్తులకు ఓటిపి లు చెప్పవద్దు, తెలియని లింకులు లేదా అప్లికేషన్లు మొబైల్‌లో వినియోగించవద్దు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో, ఎల్లారెడ్డి డిఎస్పి యస్ శ్రీనివాస్ రావు, సైబర్ క్రైమ్ జిల్లా నోడల్ ఆఫీసర్ టి. శ్రీధర్ మరియు సైబర్ వారియర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ కానుక:బడి కోసమే సైకిల్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి



**గంభీరావుపేట సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**మోడీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20 ,000 సైకిళ్లు పంపిణీ కార్యక్రమం లో భాగంగా గురువారం రోజురాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కేజీ టు పీజీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 111 సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదటి ఆస్తి కింద ఈ సైకిల్ నిలుస్తున్నాయని భావన ఆనందం కలిగిస్తుంది అదేవిధంగా విద్యా వైద్యం విషయంలో ప్రతి ఒక్క పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వాటి అభివృద్ధికి మరింత కృషి చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,,మాటలే స్ఫూర్తిగా తీసుకొని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉచితంగా సైకిలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు , అందులో భాగంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ వలన, ఆరోగ్యంగా, ఉంటుందని , సమయానికి స్కూలుకు హాజరవుతారని, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని అన్నారు,అదేవిధంగా మరి కొద్ది రోజుల్లో ఫస్ట్ క్లాస్ నుండి సిక్స్త్ క్లాస్ వరకు విద్యార్థిని విద్యార్థులకు ఒక స్కూల్ బ్యాగు మరియు స్కూల్ నోట్ బుక్స్ ఒక వాటర్ బాటిల్ ఒక కంపాస్ బాక్స్ పంపిణీ చేస్తారు అని అన్నారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మమత , ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి ,మండల అధ్యక్షులు కోడె రమేష్ ,జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మరియు ప్రసాద్ రెడ్డి మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శులు విగ్నేష్ ,మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి పత్తి స్వామి, లక్ష్మీపురం రాజు, గౌడ్ కిషన్ రావు ,డాక్టర్ సత్యనారాయణ ,రాజిరెడ్డి నాగరాజు, వాజిద్ హుస్సేన్, దోమకొండ కృష్ణ, కాంత్ ,నర్సింలు శ్రీనివాస్ ఎల్లెందర్ రాజు స్వామి ,సత్యం భాస్కర్ నాయక్ దేవేందర్ నాయక్ శ్రావణ్ రాకేష్ రాజు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లించాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో నవీపేట మండలం లోని సిరన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా, 69 గ్రౌండింగ్ అయ్యాయని, 12 ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24 మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్ధిదారులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకూడదని అన్నారు. లబ్ధిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే, ఇసుక ఉచితంగా సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ నవీపేట ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కొత్తగా మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సాదా బైనామా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్ర స్థాయి విచారణ నిర్వహిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటరమణ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ నాగనాథ్, సిరన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు సందర్బంగా ఘన సన్మానం,భగవద్గీత ల ప్రదానం




**మేడిపెల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి):**మేడిపెల్లి మండలం లోని కల్వకోట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో, రాయికల్ లో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జోంగోని రాజేశం ఈనెల ఉద్యోగ పదవీ విరమణ చేయనున్న సందర్భంగా వారికి, గెజిడెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పొందిన కల్వకోట కాంప్లెక్స్ జిహెచ్ఎం పొన్నాల త్రిలోచన్ రెడ్డి లకు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల హిందీ కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు. వీరికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీతలను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోంగోని రాజేశం ఉద్యోగ జీవితంలో విద్యార్థులలో జాతీయ భావాలు, దేశభక్తిని పెంపొందించడమే కాకుండా ఉత్తమ విద్యార్థులుగా, పౌరులుగా తీర్చిదిద్దారని, హిందీ భాష అంటేనే జాతీయభావాన్ని, మాతృదేశ ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రిసోర్స్ పర్సన్స్ వసంత రావు, యం.డి సయీద్ పాషా, మేన్నేని నీలిమ, హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య, నారాయణ, శంకరయ్య, మల్లయ్య, ఎద్దండి సునీల్ కుమార్, రమేష్, యశోద, సదాలక్ష్మి, పద్మజ, కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ను విమర్శించే స్థాయి మీకు లేదు

## చల్మెడ పై విమర్శలు చేయడం సరికాదు

**మేడిపెల్లి ,సెప్టెంబర్11(జనంసాక్షి ):** వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు చల్మెడ గారిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని, చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థతో నియోజకవర్గంలోని మారువాల గ్రామాలలోని పేదలకు ఎన్నో ఉచిత వైద్య సేవలు అందించి వైద్య ప్రదాతగా పేరు తెచ్చుకున్నారని మేడిపల్లి-భీమారం మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి అన్నారు.గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ మొన్న మా ఇన్చార్జి చల్మెడ గారు మండలంలోని సమస్యలపై ప్రెస్ మీట్ పెడితే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ఇష్టం వచ్చి నట్లు మాట్లాడుతున్నారని, దమ్ముంటే స్థానిక సంస్థలు పెట్టి .. మా బిఆర్ఎస్ బలం ఏంటో చూపిస్తామని సవాలు విసిరారు. చందుర్తి-మోత్కురావు పేట రోడ్డు ఎందుకు వేయడం లేదని అడిగితే.. దానిపై మాట్లాడకుండా మా నాయకుడు ప్రజల్లో ఉంటాడని, రోజు నియోజకవర్గ తిరుగుతాడని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు.శిలాఫలకాలు శంకుస్థాపనలకు కొబ్బరికాయ కొట్టి పోవడం కాదు.. అభివృద్ధి చేసి చూపించాలని,మీ నాయకునికి ఫోటోల మీద ఉన్న ప్రేమ,అభివృద్ధి చేయడంలో మాత్రం లేదని,కలికోట సూరమ్మ ప్రాజెక్టుపై మాట్లాడితే, దానిపై అసలు మీకు అవగాహన ఉందా..ఎన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించాలి.. ఎంత డబ్బు అవసరం ఉంటుంది,ఎంత భూ సేకరణ చేయాలి వాటిపై మొదటగా దృష్టి సారించాలని అన్నారు.కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కావాలంటే సుమారుగా 18వేల ఎకరాల భూసేకరణ జరిగితే దాదాపుగా 450 కోట్ల రూపాయల అవసరం ఉంటాయని తెలియజేశారు.కేవలం 10 కోట్లు తీసుకువచ్చి కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెబుతున్నారు ఏ విధంగా సాధ్యమైతుందనీ ప్రశ్నించారు.రైతులకు యూరియా అందించడంలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ విఫలమైందని .యూరియా కోసం రైతన్న ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుందని,ఇందులో రైతు భరోసా పేరిట ఒక్కోక్క రైతన్నకు ఎకరానికి 18 వేల రూపాయల బకాయి ఉందని,అలాగే మహిళలకు చేయూత పథకం కింద 2000 పింఛన్ ను 4000 రూపాయలు చేస్తామని చెప్పిన బకాయి సుమారుగా ఇప్పటికీ 42 వేల రూపాయలు ఉంది.. అలాగే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఒక్కొక్క మహిళకు 2500 ల చొప్పున 52,500 రూపాయల బకాయి ఉందని ఇవన్నీ ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు.నెల్లుట్ల ప్రభాకర్ మాట్లాడుతూఈనాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 600ల రోజులు గడుస్తున్నప్పటికీ కేవలం భూమి పూజలకు శంకుస్థాపనలకు తప్ప అభివృద్ధి ఏం చేసింది చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నిన్న ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గోవిందారం చెరువు కట్టకు మేము చేసామని ఏదో చెప్తున్నారు... టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 3 లక్షల రూపాయలతో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టి 2కోట్ల రూపాయల తో ప్రతిపాదన కూడా సిద్ధం చేశామని అది మీరు గుర్తుంచుకొని మాట్లాడాలని ఆయన అన్నారకలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కాకపోవడంతో మండలాల్లోని రైతన్నలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వెంటనే కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అజిత్ రావు, మకిలి దాసు, అదిరెడ్డి, రఘు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం




ఒకటైతే నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలో గురువారం దహన సంస్కారాల నిమిత్తం సేవా దృక్పథం తో ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. పొతంగల్ గ్రామానికి చెందిన కొంతల నాగయ్య అనే వ్యక్తి చనిపోయాడు. వారిది చాలా బీద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకపోవడంతో ఆ గ్రామానికి చెందిన గుట్ల రాజు అనే వ్యక్తికి అనుకోకుండా ఆ సమయంలో సీతలే రమేష్ అన్న గుర్తు వచ్చి, ఫోన్‌కాల్ చేసి అన్న ఇలా దహన సంస్కారాల కొరకు డబ్బులు అవసరం ఉందని చెప్పగానే ,తమ్మీ ఎన్నో కొన్ని ఆరెంజ్ చేస్తాను,టెన్షన్ వద్దని నాకు మాట ఇచ్చాడు.ఆ విధంగానే రమేష్ అన్న తన వాట్సప్ స్టేటస్ ద్వారా 13,500 రూపాయల డబ్బు సేకరించి, గురువారం పాత పోతంగల్ వచ్చి వారి కుటుంబానికి డబ్బులు ఇచ్చి వెళ్ళడం జరిగింది. అయనకు ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు సితాలే రమేష్తో పాటుగా మేకల పీరాజి, మేధారి దశరథ్, మంగలి విశ్వనాథ్, గంట్ల రాజు, బి. సాయిలు, కే.నాగేషం, వీరయ్య, కొంతల పిరాజీ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**అయన చేసేది చాలా చిన్న పని. కానీ అయన మనసు మాత్రం చాలా పెద్దది. బీర్కూర్ మండల కేంద్రంలో చిన్నపాటి ప్రాథమ చికిత్స కేంద్రాన్ని పెట్టుకొని బ్రతకడమే కాకుండా పది మంది మేలు కోసం ఆలోచన చేస్తూ మానవత్వం కలిగిన వ్యక్తి అనే పేరును సంపాదించుకున్నారు. సీతలే రమేష్. అయన స్వగ్రామం నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రం. అయినప్పటికీ ఏ క్షణంలో ఎవరు ఫోన్ చేసినా నేనున్నానని ధైర్యం చెప్పే తత్వం ఆయనది. అంతేకాకుండా ఎవరు ఆపదలో ఉన్నా, ఎవరికి అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నా ఇట్టే తన పరిచయాలతో రక్త దాతను రెడీ చేస్తారు సీతలే రమేష్. ఇదంతా

## కేజీబీవీ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



**ఆర్మూర్, సెప్టెంబర్ 11(జనం సాక్షి)**బీఆర్మూర్ కేజీబీవీ పాఠశాలకు చెందిన సిఆర్టి బయోసైన్స్ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు హన్మండ్ల స్రవంతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు అందుకోవడంతో పాఠశాల ప్రత్యేక అధికారిణి గంగామణి, ఉపాధ్యాయినులు గురువారం ఘనంగా సత్కరించారు.నిజామాబాద్ ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆర్మూర్ కేజీబీవీ పాఠశాలలో బయో సైన్స్ బోధిస్తున్న హన్మండ్ల స్రవంతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ,డీఈవో పి.అశోక్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకు న్నారు. విద్యార్థినులకు ఉత్తమ బోధనను కృషి చేస్తున్న వారి సేవలను ఆర్మూర్ కేజీబీవీ ఉపాధ్యాయరాలి బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## నాలుగు రోడ్ల మధ్య చెత్తను ఎవరు తీయాలి

**ముస్తాబాద్ సెప్టెంబర్ 11( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు రోడ్ల ప్రక్కన చెత్తను తీసేది ఎవరని గ్రామస్తుల చర్చ. కాలనీవాసులు సఫై కార్మికులకు చెత్త తీయమని చెప్తే అది మా పరిధిలో లేదు వేరే వాళ్ళు వస్తారు అని సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు. అది విన్న తర్వాత కాలనీవాసులు మేము భారత్ ,పాకిస్తాన్ మధ్యలో ఉన్నామ్మా ఏందని తలలు పట్టుకుంటున్నారు. సంబంధించిన అధికారులకు ఎన్నోసార్లు చెప్పిన వినిపిం చడం లేదని కాలనీవాసులు ఆరోపణ చేస్తున్నారు.

# అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై అధికారులు కొరడా ఝుళిపించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుపై కలెక్టర్ గురువారం సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రబద్దీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఐదు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069కు సమాచారం జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## జిల్లాలో డ్రాప్స్‌ను గుర్తించి, టార్గెట్ పూర్తి చేస్తాం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లాలో డ్రాప్స్ ను గుర్తించి, టార్గెట్ ను పూర్తి చేస్తామని అడిషనల్ కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా టాస్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా గురు వారం నిజామాబాద్ జిల్లా అబ్జర్వర్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీమతి క్రాంతి రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అంకిత్ ను కలిసి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రాధాన్యత, ఎన్రోల్మెంట్ గురించి చర్చించారు. ఇందులో భాగంగా అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని డ్రాప్స్ ను గుర్తించి వారు చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అర్హతలకు అనుగుణంగా విద్య నేర్పించడం జరుగుతుందని, సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఇది ఒక సదవకాశమని వారు తెలియజేశారు. అదేవిధంగా గడువులోగా జిల్లా కుఇచ్చినటువంటి టార్గెట్‌ను పూర్తి చేస్తామని హామీఇవ్వడంజరిగిందని అయన తెలియజేశారు.

## గుండెపోటుతో పాత్రికేయుడు మృతి బాధాకరం

**ఆర్మూర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**డిచ్ పల్లి మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు లక్కవత్రి నారాయణ గురువారం తెల్లవరుజామున గుండెపోటుతో మరణించడం బాధాకరమని ఆయన లేని లోటు తీర్చలేమని టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు,నవనాథ పురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ అన్నారు.ఆర్మూర్ జర్నలిస్ట్ ల తరపున సానుభూతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబాన్ని ప్రభుత్వమే అన్నివిధాల ఆదుకోవాలని ఆయన ప్రజాపాలన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.

# క్రీడల్లో గెలుపో ఓటములు సహజం

## మానాల మోహన్ రెడ్డి



**కమ్మర్పల్లి11సెప్టెంబర్(జనంసాక్షి)**క్రీడల్లో గెలుపోటములు సహజం గెలిచినవారు పట్టుదలతో ముందుకు వెళ్లాలి ఓడిన వారు ధైర్యంతో మళ్లీ గెలిచే వరకు ప్రయత్నం చేయాలి అన్ని రాష్ట్ర కోపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మండల స్థాయి క్రీడాల ముగింపు కార్యక్రమం అమీర్ నగర్ గ్రామములో నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల విషయంలో చాలా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రాష్ట్రంలోని క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం ఇస్తూ జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆలోచనలో ఉన్నారని ఇలా మండల స్థాయి క్రీడల్లో గ్రామీణ ప్రాంతాలు క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి గుర్తింపు తెచ్చుకోవాలి.మన రాష్ట్రంలో ఒలంపిక్స్ గేమ్స్ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.క్రీడల ద్వారా ఉద్యోగాలు కూడా సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. మండల స్థాయి క్రీడల్లో విజ్ఞాన జ్యోతి హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది జూనియర్ బాలికల వాలీబాల్,సబ్ జూనియర్ బాలికల వాలీబాల్,మరియు సబ్ జూనియర్ బాలికల ఖోఖో,జూనియర్ బాలుర వాలీబాల్,మార్చ్ ఫస్ట్ తో కలిపి ఆరు(6) బహుమతులు కైవసం చేసుకున్నారు.గెలుపొందిన క్రీడాకారుల అందరికీ ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ,నాయకులు దాసరి భాస్కర్ పడిగేలా ప్రవీణ్,అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



**రామగుండం, జనంసాక్షి :** పేదల సంక్షేమమే లక్ష్యంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగు ండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండ లంలోని పొట్యాల గ్రామంలో గురువారం అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులను అందజేసి మాట్లా డారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు తదితర విషయాలపై ప్రజలతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులుంటే తమ దృష్టికి తేవాలని అన్నారు ఆమె వెంట రెవిన్యూ అధికారులు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నిరుపేద పేషెంట్ కు శ్రీ సీతారామ సేవా సమితి అండ

## రూ.5,000 ఆర్థిక సహాయం



**గోదావరిఖని, జనంసాక్షి :**శ్రీ సీతా రామ సేవా సమితి సభ్యులు తమ సా మాజిక బాధ్య తగా ముందుకొచ్చి, ఆర్థి కంగా కష్టాల్లో ఉన్న నిరుపేద మహిళకు సాయం అందిం చారు. ఎన్టీపీసీలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న కాసుల కమల అనే నిరుపేద మహిళకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కమల ఇటీవల తన భర్తను కోల్పోయిన నేపథ్యంలో, కుటుంబానికి ఆదరణ లేక ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి ఆమె ఆరోగ్య స్థితిగతులపై సమాచారం తీసుకొని, మానసికంగా ధైర్యం చెప్పారు. సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ "సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ధర్మం.. భవిష్యత్తులో మరింత మంది అవసరమైనవారికి అండగా నిలబడతామని" తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గోలివాడ చంద్రకళతోపాటు సభ్యులు కంది సుజాత, పిట్ట లలిత, కొండు రమాదేవి, కట్కూరి శాంతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో వైద్య శిబిరాలు




**జమ్మికుంట,సెప్టెంబర్11(జనంసాక్షి):**జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామములో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిర ంలో 58 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్దారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు.అదేవిధంగా మాచనపల్లి గ్రామ ములో డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 113 మంది గ్రామస్తులకి మందులు పంపిణీ చేశారు.5 గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు.అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం ఎస్సీ కాలనీలో డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.52 మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు. అలాగే అనుమాండ్లపల్లి కాలనీ లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.86 మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు.ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు.వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు.మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు.దోమల నివారణ అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ దిలీప్ కుమార్,డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎంలు రజిత,సావిత్రి,సరళ, కవిత, ఆశా కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి




## సిపిఎం నిజామాబాద్ జిల్లా కమిటీ పిలుపు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో పార్టీ అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విశిష్టతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలో సదస్సులు, చర్చ గోష్టిలు తదితర కార్యక్ర మాల ద్వారా ప్రచార క్యాంపియన్ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు. కమ్యూని స్టుల నాయకత్వంలో జాగిర్దారులు జమీందారులు, భూస్వాములు, చేసే దౌర్జన్యాలు, దాడులు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేదలు కమ్యూనిస్టుల నాయకత్వంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయిధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రాణ త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని గ్రామాలలో పేదలకు పంచి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని ఈ చరిత్రను వక్రీకరిస్తూ వ్యతిరేకంగా ఇంకో మతం వారు పోరాడి సాధించిన చరిత్రగా బిజెపి కుటిల ప్రయత్నం చేస్తోందని, దీన్ని వ్యతిరేకిస్తూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడి సాగించిన పోరాటాన్ని వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకొని రాబోయే కాలంలో తమ హక్కుల కోసం, మత విద్వేషాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, వై గంగాధర్, నాయకులు నరేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

## ఎమ్మెల్యే ఆదేశాలతో పంట పొలాల పరిశీలన



**బిచ్కుంద మద్నూర్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గంలోని లింబూర్ గ్రామంలో లెండి వాగు అధిక నీటి ప్రవాహం వల్ల మరియు ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల కారణంగా సోయాబీన్, పేసర్లు, కంది పప్పు, మినుములు తదితర పంటలు ఇటీవల నష్టం అవడం జరిగింది. దీంతో మండల నాయకులు గజ్జు దేశాయ్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ పరమేశ్ పటేల్ తదితరులు గురువారం నాడు వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే ఆదేశాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం లభిస్తుందని వారన్నారు. వీరితో పాటు పురుషోత్తం పటేల్, శివాజీ పటేల్, ఉమాకాంత్ పటేల్, చాంద్ పటేల్, శివా రెడ్డీ, లక్ష్మణ్, ఏఈవో లింబూర్ క్లస్టర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గౌరవ ప్రధమైనది ఉపాధ్యాయ వృత్తే

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** :అనాదిగా సమాజంలో గౌరవ ప్రధమైనది ఉపాధ్యాయ (గురువు) వృత్తేనని జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయం తిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అధ్యక్షతన గురువారం మాట్లాడు తూ లెక్చ రర్స్ గా బోధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రపంచ ంలో అన్నిటికంటే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పిల్లలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. అనంతరం కళా శాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల వారిని తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియా డారు. లెక్చరర్స్ బోధించే లెక్చరర్స్ గానే ఉంటారని, కానీ విద్యార్థులు వారి పాఠాలను విని లెక్చరర్స్ వృత్తి కంటే పెద్ద స్థాయి వృత్తులను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోలెక్చరర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి



గోదావరిఖని, జనంసాక్షి ,తెలంగాణ సాయధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని,ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్ డిమాండ్ చేశారు. గురువారం రోజున స్థానిక మెయిన్ చౌరస్తా లో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్దన్ ఏ ఐ టి యు సి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లాగౌడ్ లు పూల మాలలు వేశారు.అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నీ తెలంగాణలో మాత్రం ప్రజలు నిజాం నిరంకుశ పాలన లో మగ్గుతూ అనేక అవస్థలు పడుతున్నారని నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ,మఖ్దూం మోహియొద్దీన్ లు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపునందుకొని నిజాం సేనలతో దొరలు భూస్వాములతో వీరోచితంగా పోరాడి 4500 మంది కమ్యూనిస్టులు అమరులైనారని అన్నారు.తొలి అమరుడు దొడ్డి కొమురయ్య,షేక్ బందగి లాంటి ఎందరో వీరుల రక్తంతో తెలంగాణ గడ్డ ఎరుపెక్కిందని అన్నారు.మూడు వేల గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచారని తెలిపారు.ఇంతటి చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని కమ్యూనిస్టులు రజాకా ర్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. చరిత్ర తెలియని బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తే చరిత్రహీనులుగా మిగులుతారని వారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య ,మార్కాపూర్ సూర్య , జిల్లా సమితి సభ్యులు మాటేటి శంకర్, టి.రమేష్ కుమార్, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఎం ఏ గౌస్, పడా ల కనకరాజు,ఎర్రల రాజయ్య,వై. లెనిన్, అసల నవీన్, సిరిసిల్ల మల్లేష్ , టి ఆర్ సుందర్ రాజ్, బుర్ర భాస్కర్,సుధీర్ , అబ్దుల్ కరీం,చిలుములరాజయ్య, కే.జగన్, ఆసాల కుమారస్వామి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. సుల్తానాబాద్ జోనల్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి, అండర్ -14,17 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి సాధించగా, అండర్ 17 బాలురు మొదటి బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-14,ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. అథ్లెటిక్స్ అండర్ 14 బాలుర విభాగంలోఏం సంప్రీత్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,200 మీటర్లలో రెండవ బహుమతి, జి హర్ష వర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి, అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా పశువైద్య శిబిరం ప్రారంభం

మెట్ పల్లి, సెప్టెంబర్ 11,(జనం సాక్షి)మెట్ పల్లి మండలం ఆరపేట గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా పశువైద్య,పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, పొదుగు వాపు వ్యాధి, అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,యన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపశువైద్య సహా యక సిబ్బంది రమణయ్య, రమాదేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ రామగుండం రీజినల్ ల్యాబ్ పిట్ సెక్రటరీగా కోయ్యడ మల్లేష్



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం 1 ఏరియాలోని రీజినల్ అనలైటికల్ ల్యాబ్ టిబిజికెస్ పిట్ సెక్రటరీగా ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న కొయ్యడ మల్లేష్ ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ నియమించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కారుణ్య నియామకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించినటిబిజికెస్ యూనియన్ బలోపేతం కోసం కార్మిక హక్కుల కోసం మల్లేష్ పోరాడి ముందుండాలని కోరారు .

## పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

రామగుండం, జనంసాక్షి :అంతర్గాం మండల సిఐటీయు అనుబంధ గ్రామ పంచాయితీ ఉద్యోగకార్మికుల నూతన మండల కమిటీని. అంతర్గాం మండల కేంద్రంలో గురువారం సి ఐ టీ యు నాయకులు నిర్వహించిన సమావేశం అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పశువుల భీమయ్య. ప్రధాన కార్యదర్శిగా మాలేం సురేష్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తూడూరి శ్రీనివాస్. ఉపాధ్యక్షులుగా బాణాల రాజేష్. కోశాధికారిగా తమ్మనివేణిల్లు తదితర విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల కన్వీనర్ ఆడారి నర్సింగ రావు. కోశాధికారి రామాచారి. జిల్లా ఉపాధ్యక్షులు దొంతుల పోచం తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు రెస్క్యూ రిలే రేస్ పోటీలు



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్లో జరుగుతున్న రెస్క్యూ పోటీల్లో భాగంగా రెండో రోజు గురువారం రెస్క్యూ రిలే రేస్ జరిగింది. రెస్క్యూ నిర్వహించిన రెస్క్యూ రిలేలో కార్మికులను ఏ విధంగా రక్షిస్తారో ఆరు జట్లతోపాటు రెండు మహిళలల జట్లు పాల్గొని వివిధ విభాగాల్లో పాల్గొని వారి ప్రతిభను కబరిచినారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని నాగ్పూర్లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని సింగరేణి అధికారులు తెలిపారు. రెస్క్యూ విన్యాసాలు చేయడంతో కార్మికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీజీఎంఎస్ ఉమేష్ సావర్కర్, సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంతిల్లు, క్వార్టర్ కావాలా అనే డిమాండ్పై అన్ని గనులు, డిపార్టుమెంట్లపై బ్యాలెట్ ఓటింగ్



యైటింక్లయిన్ కాలని సెప్టెంబర్ 11 (జనంసాక్షి): సింగరేణి కార్మికులకు సొంతిల్లు కావాలా, క్వార్టర్ కావాలనే డిమాండ్పై గురువారం డివిజన్లో అన్ని గనులు, డిపార్టుమెంట్లపై బ్యాలెట్ ఓటింగులో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని సీఐటీయూ డివిజన్ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, బానోత్ వినయ్లు తెలిపారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగులు పదవి విరమణ పొందిన తరువాత ఉండడానికి సొంతిల్లు లేకపోవడంతో కిరాయకు ఉండాలంటే ఎంతో ఇబ్బంది ఉంటుందని, కాబట్టి సింగరేణి ఉద్యోగులకు స్వంతిల్లు కలనేరవేరాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రెస్క్యూ ప్రాంగణంలో రెస్క్యూ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారని, అలాగే డిపార్టుమెంట్లపై, గనులపై కార్మికుల సొంత ఇంటి అభిప్రాయ సేకరణలో భాగంగా కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతంగా బ్యాలెట్ ఓటింగ్లో పాల్గొన్నారని వారు తెలిపారు. ఈ నెల 15న అన్ని జీఎం కార్యాయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని కార్మికులకు పాల్గొని జయప్రదం వారు కోరారు.

## నేడు 15వ వార్డు బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) : నేడు మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి బిజెపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి తోపాటు జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి హాజరుకానునట్లు సీనియర్ బిజెపి నాయకులు సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కోరారు.

# బండారి కమలాకర్కు ఘన సన్మానం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనం సాక్షి) : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ ప్రైవేట్ లెక్చరర్ శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల పర్యవేక్షకులు బండారి కమలాకర్ కు జిల్లా ఉత్తమ లెక్చరర్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శ్రీవాణి విద్యాసంస్థల సిబ్బంది పలువురు లెక్చరర్లు ఉపాధ్యా యులు శుభాకాం క్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బండారి కమలాకర్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి బండారి కమలాకర్ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే అవార్డు పొందా నని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలసాని శ్రీనివాస్ తో పాటు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మంజీర నదిలో గుర్తు తెలియని మృతుదేహం లభ్యం

పిట్లం సెప్టెంబర్ 11(జనం సాక్షి)పిట్లం మండలంలోని బొల్లక్ పల్లీ గ్రామ శివారులోని మంజీర నదిలో గుర్తు తెలియని ఆడ వ్యక్తి శవం లభించినది. మృతురాలు యొక్క వయసు సుమారు 45 నుండి 50 వరకు ఉండవచ్చని తెలిపారు. ఇట్టి శవం పాక్షికంగా కుళ్ళి, ఉబ్బి, గుర్తు పట్టుటకు వీలు లేకుండా ఉంది. ఇట్టి మృత్యురాలి శవం నికి నీలిరంగు చీర మెరూన్ కలర్ బ్లౌజ్ ఎడమ కాలికి నలుపు రంగు తాడు మెడలో నలుపు రంగు తాడు ఎడమ చేతికి ఆకుపచ్చ మరియు గోల్డ్ కలర్ చెక్కి గాజులు మరియు రెండు చేతులకి పువ్వుల ఆకారంలో పచ్చబొట్లు కలవు మృతురాలు సుమారుగా4 నుండి 5 రోజుల క్రితం చనిపోయినట్లు ఉన్నది కావున మృత్యురాలి యొక్క వివరాలు తెలుస్తే 8712686171, 8712686170,8712686105, ఈ నెంబర్ల కి సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ వెంకట్ రావు తెలిపారు

## మహిళ సాధికారత.. స్వావలంబన దిశగా అడుగులు

## సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా.1 ఆద్వర్యంలో సామాజిక భాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగముగా నిరుద్యోగ యువతులు, మహిళలకు జీవనోపాధి కల్పించుటకు మహిళల యొక్క సాధికారిత, ఆర్థిక స్వావలంబన దిశగా వారికి ఉపాధి కల్పించుట కొరకు వివిధ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించడము జరిగినది. ఇందులో టైలరింగ్, మగ్గంవర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను గత ఆర్థిక సంవత్సరము 2024-25 లో నిర్వహించిన 18 వృత్తి శిక్షణ తరగతులను ఖాధీ గ్రామోద్యోగ మహా విద్యాలయ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే స్థానిక ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఇట్టి పరీక్షలకు 581 మందికి గాను 403 మంది హాజరయి పరిక్షలు వ్రాసినారు.ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆర్.జి. 1 ఏరియా జిఎం డి. లలిత్ కుమార్ , ఆర్టీ. 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయి అభ్యర్థులకు పరీక్ష పత్రములను అందజేసారు. ఈ సందర్భముగా ముఖ్య అతితులు సేవా అధ్యక్షురాలు, జియం మాట్లడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించి స్వంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. వీటిని నేర్చుకొనుట వలన వారి జీవానోపాధి మెరుగవుతుందని తెలిపారు. వృత్తి శిక్షణలు నేర్చుకుని పరీక్షలు వ్రాసిన వారికి సర్టిఫికెట్స్ కూడా త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి. 1 ఏరియా జిఎం డి. లలిత్ కుమార్, ఆర్టీ. 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి శిరీష, ఖాధీ గ్రామోద్యోగ మహ విద్యాలయ కో-ఆర్డీనేటర్ డి. శివకుమార్, సేవ సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం

### ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించిన కృష్ణవేణి విద్యార్థులు




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సెంటినరీ కాలని లోని జోన్-2 ఏరియాలో గల క్వార్టర్స్ లో ప్రతి ఇంటింటికీ వెళ్ళి పరిసరాల పరిశుభ్రత గురించి వారికి వివరించి, పరిసరాలలో అపరిశుభ్రం గా ఉండటం వలన ఈగలు, దోమల సంఖ్య పెరిగి వైరల్ ఫివర్స్ రావడం జరుగుతుందని, దీని వల్ల అందరూ అనారోగ్యం నకు గురికావడం జరుగుతుందని, అలా జరగకుండా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా నాగేపల్లి చౌరస్తాలో ప్రతి దుకాణం లోకి వెళ్లి దుకాణ యజమానికి, వినియోగదారులకు ప్లాస్టిక్ వినియోగం వలన జరిగే అనర్థాలను వివరించి, ప్లాస్టిక్ వాడడం వలన మన దేశం లో రోజు రోజుకు చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. నాగేపల్లి చౌరస్తా లో వినియోగదారులందరికీ నృత్య రూపంలో మరియు పాటల రూపంలో అందరికీ అర్థమయ్యేలా ప్లాస్టిక్ వాడకం ను తగ్గించి, బట్ట సంచులను వాడాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ భూతం వేషధారణలో ఉన్న అబ్బాయి రిత్విక్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వెన్నంపల్లి గణిత ఉపాధ్యాయునికి సన్మానం



**సైదాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** మండలం లోని దుద్దెనపల్లి లో ఎస్జిటి గా పనిచేసి పదోన్నతిపై గణిత ఉపాధ్యాయునిగా వెన్నంపల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పోగుల విజయ్ కుమార్ ను గురువారం పాఠశాలలో తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి రాజేశం జునైద్ ఖలీల్ గసికంటి రా%శీ% నారాయణ జూపాక అంజయ్య సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15 న తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

### మండల ఎమ్మార్పీఎస్ నాయకత్వం చాలెంజిగా తీసుకోవాలి

### వి హెచ్ పీ ఎస్ అధ్యక్షులు బిక్షపతి పిలుపు



**సైదాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** సైదాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి , నాయకత్వంతో పాటు మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జక్కోజు బిక్షపతి ఆధ్వర్యంలో ఈనెల 15న సోమవారం రోజున తహసిల్దార్ కార్యాలయం ముట్టడి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఈ నెల 15న సైదాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ఒంటరి మహిళలకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు అధికారం లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని మీ కాలయాపనతోని పరిపాలన కొనసాగుతుందని చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు 4000 రూపాయలు వితంతులకు 4000రూపాయలుగీత కార్మికులకు బిడి కార్మికులకు 4000 రూపాయలువికలాంగులకు 6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూడగలగాలని లేని పక్షంలో వికలా ంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు అసరా పింఛన్ దారుల ఆధర్యంలో వేలాది మందితోసప్టెంబర్ 15న చలోతహసిల్దార్ కార్యాలయం ముట్టడి (మహాధర్నా) పెద్ద ఎత్తున నిర్వహించే కార్యక్రమంలో మండలంలోని గ్రామాల వారిగా వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులు సైదాపూర్ తహసిల్దార్ కార్యాలయం కు పెద్ద ఎత్తున ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జక్కోజు బిక్షపతి పిలుపునిచ్చారూ

## బిపెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### స్టేట్ టీచర్స్ యూనియన్,..జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్




**గంభీరావుపేట సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్టియు గంభీరావుపేట మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో ఎస్ టి యు గంభీరావుపేట మండల అధ్యక్షులుగా రాజు, మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్, కోశాధికారిగా రేఖ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ టి యు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం లు నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని విభాగాల్లో ఎంఈఓ, డిప్యూటీ ఇఓ, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే నిధులు విడుదల చేశారని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి, సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇవ్వాల్సిన పి.ఆర్.సి ఇంతవరకు ఇవ్వలేదని, మరో పి.ఆర్.సి గడువు సమీపించేలా ఉందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పి.ఆర్.సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి, అమలు చేయాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**వేములవాడ, సెప్టెంబర్ 11(జనంసాక్షి):**వేములవాడ మున్సిపల్ పరిది లోని శత్రాజపల్లి గ్రామంలో రైతు కూరగాయల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, దశపర్ణిక కషాయం, ఘన జీరామృతం, ద్రవ జీవామృతం వంటి పోషక పదార్థాలు సేంద్రియ పురుగు మందుల తయారీ పద్ధతులపై వివరించారు. ఆవు మూత్రం, ఆవు పెడతో ఈ పదార్థాలను తయారు చేసి భూమి సారాన్ని పెంచుతూ ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి సాధ్యమవుతుందని నిపుణులు తెలిపారు .రైతు శ్రీనివాస్ తన పొలంలో పసుపు, పత్తి, వరి, పండ్లు, కూరగాయలను పండిస్తూ ఆదర్శంగా వ్యవసాయం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం శిక్షణ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు, వ్యవసాయ అధికారి కవిత, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, విస్తరణ అధికారి రాజు, ప్రకృతి వ్యవసాయ ప్రచారక కార్యకర్త శ్రీకాంత్ (జమ్మికుంట), క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ పోటీలలో బహుమతులు గెలుచుకున్న విద్యోదయ హై స్కూల్ విద్యార్థులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**జమ్మికుంట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన 69 ఎస్ జి ఎఫ్(%హాఎష్ట్రశీశీశ్రీ Games Federation%) పోటీలకు విద్యోదయ హై స్కూల్ జమ్మికుంట నుండి అండర్ 14లో డి. స్నేహిత్ 100 %వీ% మొదటి బహుమతి,అండర్ 17 డి.రఘు 200%వీ% మొదటి బహుమతి,అండర్ 17 కె. అర్జున్ 200%వీ% మూడవ బహుమతి,అండర్ 17 డి.శ్యామ్ సుందర్ 400%వీ% రెండవ బహుమతి,అండర్ 17 కె.సాథ్విక్ 400% వీ% మూడవ బహుమతి,అండర్ 14 టి.రామ్ చరణ్ షార్ట్ పుట్ మూడవ బహుమతి స్థాయిలలో గెలుపొందారు. జిల్లా స్థాయికి వాలీ బాల్ కి ముదం. సాత్విక, ఖబడ్డీ కి మోత్కూరి వర్షిణి, ఓరుగంటి శ్రీ సాయి హరిణి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యేబూషి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ విద్యోదయ స్కూల్స్ లో ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా ఫిసికల్ ఆక్టివిటీస్ గేమ్స్ కుడా ప్రాదాన్యత ఇవ్వడంజరుగు తుందన్నారు .అలాగే విద్యార్థులందరిని అన్ని రకాల గేమ్స్ కి కూడా పంపించ డానికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలియజేశారు. తదుపరి గేమ్స్ లోపాల్గొన్న విద్యార్థులందరి%ki% అభినందనలు తెలిపారు.



# 11 ఏళ్లుగా మోదీ సర్కార్‌కు అండగా నిలిచిన దేశ ప్రజలు

## మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ స్థిరంగా నిలబడింది



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** :పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేడు నేపాల్ దేశాలు ఆయా దేశ అంతర్గత శత్రువులు, విదేశీ కుట్రలకు బలైపోయి ప్రభుత్వాలను కోల్పోయాయని, భారతదే శంలో మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా 11 ఏళుగా ప్రతిపక్షాలు, దేశ వ్యతిరేక అంతర్జాతీయ శక్తులు అనేక కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజలంతా అండగా నిలిచి, మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయవంత పాలన దేశ వ్యతిరేక శక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో అక్రమ కార్యక్రమాలకు తెరలేపి, అశాంతిని సృష్టించాలనుకున్న వాటన్నింటినీ మోడీ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొని స్థిరంగా నిలబడిందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. ముఖ్యంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నాయని, కొన్ని దేశాలు యుద్ధాల బాట పడితే, మరికొన్ని అంతర్జాతీయ విదేశీ శక్తుల కుట్రల కు బలైపోతున్నాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేపాల్ దేశాలు శాంతియుత నిరసనలు, ఆందోళన ముసుగులో ప్రభుత్వాలు పడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాయన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కూల్చడానికి దేశ వ్యతిరేక శక్తులు 11 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేసినా విఫలమయ్యారని తెలిపారు. ముఖ్యంగా ఈ 11 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్ ప్రభుత్వం కూలింది, నేపాల్ లో అల్లరి చేలరే గుతుంది, జపాన్ ప్రధాని రాజీనామా చేశారని, 11 ఏళ్లలో పాకిస్తాన్ కు ఆరుగురు ప్రధానులు, యూకే లో 5పీఎంలు, యుఎస్ లో 4అధ్యక్షులు, శ్రీలంకలో 4 అధ్యక్షులు, ఫ్రాన్స్లో ఇద్దరు అధ్యక్షులు వంటివి జరిగాయని, ఆ దేశాల్లో జరిగిన ప్రభుత్వాల మార్పులకు గల కారణాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రధానంగా సిఏఏ వ్యతిరేక నిరసన, నకిలీ రైతు నిరసన, అగ్ని వీర్ నిరసన, వక్స్ సవరణ నిరసన లు మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జరిగాయన్నారు. ఆయా ఆందోళన సమయాల్లో ఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా, విధ్వంసం సృష్టించిన ఒక్క తూటా పేల్చకుండా సమయమనంతో మోడీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి అనవసర రాద్ధాంతం చేసిందని, ఇవన్నీ కూడా మోడీ ప్రభుత్వం పై దురుద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్న కార్యక్రమాలేనని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పనితీరు కొన్ని అంతర్జాతీయ, దేశీయ వ్యతిరేక శక్తులు జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నాయని, దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన శాంతి నిరసనలు, ఆందోళనల ముఖ్య ఉద్దేశం దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. అధికారం కోసం అడ్డదారులు వెతుక్కుంటున్న ప్రతిపక్షానికి , భారత్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలనుకుంటున్న విదేశీ శక్తుల విషయంలో మోడీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తు, దేశాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యతిరేక శక్తుల కుయుక్తులను అర్థం చేసుకొని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# గల్ఫ్ కార్మికుడి కష్టార్జితం ,సౌదీ బ్యాంకులో బందీ



**ముస్తాబాద్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**పదేళ్ల శ్రమ ఫలితం 21,500 సౌదీ రియాళ్ళు సుమారు రూ.5 లక్షలు బ్యాంక్ లో చిక్కుకున్నాయి ముస్తాబాద్ మండలం, తెర్లుమద్ది గ్రామా నికి చెందిన రాగం రాజమల్లు సౌదీ అరేబియా దేశం అభా పట్టణ సమీపంలోని అల్-హరాజా మున్సిపాలిటీలో 2014 నుంచి 2025 వరకు 10 సంవత్సరాల పాటు క్లీనర్ గా పనిచేశాడు. రాజమల్లు పనిచేసిన పదేళ్ల కాలానికి సంబంధించిన 'ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్' ఉద్యోగ విరమణ ప్రయోజనాలు 21,500 సౌదీ రియాళ్ళు సుమారు రూ.5 లక్షలు సొమ్మును యాజమాన్యం సౌదీ లోని అతని బ్యాంకు ఖాతాలో జమ చేసింది. డబ్బు ను అకౌంట్ నుంచి తీసుకునే లోగానే అతన్ని ఫిబ్రవరి 12న ఇండియాకు పంపించేశారు.సౌదీ నేషనల్ బ్యాంక్' లోని తన ఖాతాలో ఉన్న సొమ్మును ఇండియాలోని తన బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించాలని లేదా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ద్వారా అందించాలని కోరుతూ రాజమల్లు హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో మంగళవారం ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకుడు తోట ధర్మేందర్ లు అతనికి అండగా నిలిచారు.ఈ డబ్బును సౌదీ బ్యాంక్ నుంచి భారత్ కు బదిలీ చేయించడానికి, తమ కంపెనీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్వో), పాకిస్థాన్ జాతీయుడైన మహమ్మద్ బిలాల్ కు 'పవర్ ఆఫ్ అటార్నీ' ఇచ్చానని రాజమల్లు తెలిపారు. తన సమస్యను జిద్దా లోని ఇండియన్ కాన్సులేట్ (భారత దౌత్య కార్యాలయం) దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవాస మిత్ర నాయకులు మంద భూమిరెడ్డి, తోట ధర్మేందర్, నాయకుడు పాల్గొన్నారు

# వెలిచాలలో ఎస్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు




**రామడుగు(జనంసాక్షి):**వెలిచాల గ్రామంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల ప్రొఫెసర్ వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని ఇందులో భాగంగా పలుసేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మొదటి రోజు ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం చేసి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ,వీర్ల రవీందర్ రావు,కాడే శంకర్, వార్డ్ సభ్యులు బండపెల్లి శ్రీకృష్ణ, రమణ ,వీర్ల హనుమంతరావు, పూదరి తిరుపతి, గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి..పాల్గొన్నారు.

# డ్రై డే పట్ల ప్రజలకు అవగాహన



**పిట్లం,సెప్టెంబర్11,(జనం సాక్షి)** మండల పరిధిలోని చిన్న కొడప్గల్ గ్రామంలో సీజన్ పట్ల వచ్చే వ్యాధులు దరిదాపులకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య వైద్య సిబ్బంది తెలిపారు. ప్రతి ఏటా వచ్చే సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు ఇంటి ఆవరణలో మరియు కాలనీలలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఇంట్లోని మొక్కలని పెంచే తొట్ల లో నిలువ ఉన్న నీటిని శుభ్రం చేసుకొని ఉంచాలన్నారు ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తా చెదరం లేకుండా ఉంటే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు వీలైనంత వరకు ఇంటి పరిసరాలలో మురుగునీరు నిలువ ఉంచకుండా చూడాలన్నారు మురుగునీరు నిల్వ ఉన్నట్లయితే ఆ చోట్ల దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. విష జ్వరాలు పట్ల ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి మందులు ఇంజక్షన్లు ఇచ్చారు. ఇంకేదైనా పెద్ద సమస్య ఉంటే స్థానిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ కి సంప్రదించగలరని సూచించారు

# పట్టుపురుగుల రైతులకు అవగాహన

**ముస్తాబాద్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి ):**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామ శివారులో మేరా రేషమ్ మేరా అభిమాన ప్రచారం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడుతున్న మైసూర్ లోని సి ఎస్ బి, సి ఎస్ ఆర్ టి ఐ శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ పట్టుపురుగు తెగుళ్ల వ్యాధి నివారణ పై పట్టుపురుగుల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పట్టుపురుగుల తోటలపై అభివృద్ధి చేయబడిన ఉత్పత్తులను వాటి వాడకలతో చూపించారు. పట్టుపురుగుల నిర్వాణ పద్ధతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్, డిహెచ్ఎస్ఓ, లత మండల పట్టుపురుగుల సాగు విస్తరణ అధికారి శ్రీ జగన్, ఏసు 46 మంది రైతులు రాజు శర్మ చింతోజి సత్యనారాయణ, రైతు సోదరుడు పాల్గొన్నారు





# మొలంగూర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ విచారన

**శంకరపట్నం సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**శంకరపట్నం మండలం మొలంగూర్ కి చెందిన మరాటి రాజమ్మ అనే వృద్ధురాలు భర్త 5సంవత్సరాల క్రితం మరణించారు. అయితే తన కొడుకు శ్రీనివాస్ తల్లిని పోషించకపోవడముతో రాజమ్మ 2024 డిసెంబర్‌లో హుజురాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై ఆర్డీఓ స్పందించి ఆమె కొడుకు శ్రీనివాస్ ను తల్లి రాజమ్మకు నెలకు రూ.6,000 భరణం చెల్లించాలని ఆదేశించారు. తాజాగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విచారణ జరగగా రాజమ్మ ప్రస్తుతం తన చిన్న కూతురి ఇంట్లో ఉన్నారని, గత మూడు నెలలుగా తన కొడుకు భరణం చెల్లించడం లేదని తెలిపారు. రాజమ్మ కొడుకుని ఫోన్ ద్వారా సంప్రదించగా, పండగ తర్వాత ఆర్డీవో కార్యాలయానికి హాజరవుతానని చెప్పారు. ఇక ముందు భరణం నేరుగా తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించారు. ఈ విచారణలో డివిసి కౌన్సిలర్ పద్మావతి, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాములు, కానిస్టేబుల్ హెూంగార్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్ప వరద



**నిజంసాగర్ ఆగస్టు 11 (జనంసాక్షి)**ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టు 6.022 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో 1 గేటు ద్వారా మంజీలలోకి నీటిని వదులుతున్నట్లు ప్రాజెక్టు ఏ ఈ సాకేత్ తెలిపారు . ప్రా జెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 17. 802 టీఎంసీలు కాగా ప్రస్తుతం17.778 టీఎంసీల నీరు నిలువ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతాలలో గల ప్రజలు రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పశువులు ను పర్వాహక ప్రాంతాలకు తీసుకెళ్లవద్దని సూచించారు.

# డ్రగ్స్, గంజాయిలను నిర్మూలించాలి

## పిఓడబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి



**బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :** యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మరియు మత్తు పానీయాల ఉత్పత్తిని మరియు విక్రయాలను నిర్మూలించాలని, హైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ మాఫియా ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి డిమాండ్ చేశారు. గురువారం నాడు బోధన్ డివిజన్ కేంద్రంలో గల ఎక్సైజ్ కార్యాలయం ముందు ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) ఆధ్వర్యంలో ధర్నా చేసి, ఎక్సైజ్ సి ఐ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు )బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ, ఈనెల 6వ తేదీన హైదరాబాద్ నగరంలోని చర్లపల్లి లో మహారాష్ట్ర నుండి వచ్చిన క్రైమ్ పోలీసులు 12 వేల కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ ను పట్టుకొని సీజ్ చేశారని, మన రాష్ట్ర శివారులో తయారుచేసి దాన్ని హైదరాబాదు నగరంలోనే కాకుండా రాష్ట్రంలోని నలుమూలలకు అట్లాగే ఇతర ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తూ విక్రయించడం మూలంగా దాన్ని సేవించేటటువంటి యువకులు, విద్యార్థులు దానికి బానిస అవుతున్నారని దాని మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గంజాయి కి బానిసలైన యువకులు, విద్యార్థులు వారు చేసే వికృతి చేష్టలకు వారి తల్లిదండ్రులు వారి పరువు ప్రతిష్టల గురించి బాధపడుతూ తిమ్మనకుండా ఉండిపోతున్నారని, ఈ గంజాయి మత్తులో పడి యువత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ప్రభుత్వము పోలీసులు మరింత నిగాపించి గంజాయి నిర్మూలన కై పాటుపడాలన్నారు. అదేవిధంగా హైదరాబాదులో డ్రగ్స్ మాఫియాకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు బీ పాషా బేగం, పట్టణ నాయకురాలు శాంతాబాయి, మరియు కే. లక్ష్మి,నాగమణి,సువర్ణ, లతా, గంగామణి, సుజాత, సునంద మరియు జి.సీతారాం, డి నాగేశ్వర్రదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు యూరియా సమస్య తీరుతుంది..

## సైదాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు..వేంకటేశ్వర్లపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు.. బూడిదపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ప్రారంభం 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు & మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు..ఎక్లాస్ పూర్ లవ్ 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.& మహిళా సంఘా లకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు.గ్రామాల్లో రోడ్లు,నాలాలు, అంగన్వాడీ భవనాలు ,గ్రామ పంచాయతీ భవనాలు ఇలా అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం మహిళా సంఘాలకు మా నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. ప్రతి హోటల్ లో స్టీల్ సామాగ్రి ఉండేలా పంపిణీ చేశాం..ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది.. ప్రతి ఒక్కరు స్టీల్ వస్తువులు వాడాలి ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు ఇలా అన్నో పథకాలు అమలు చేస్తున్నాం. యూరియా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుంది.. కేంద్రం యూరియా తగినంత సరఫరా చేయాలని కేంద్రమంత్రులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాం.. రైతులు ఆందోళన చెందవద్దు యూరియా సమస్య తీరుతుంది.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే లక్ష్మీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ఫారల పంపిణి

నిజాంసాగర్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. మండలంలోని అచ్చంపేట, మాగి గ్రామంలో అర్హులైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పిట్లం ఏఎంసీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ తో కలిసి ప్రొసిడింగ్ పారాలను అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సొంతింటి కలను నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ బోల్తా - ఇద్దరు పంచాయతీ కార్మికుల మృతి



బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) : బోధన్ మండలం బిక్నెల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ గా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు గ్రామపంచాయతీ వర్కర్లు సిద్దాపూర్ వద్ద జరిగిన ట్రాక్టర్ బోల్తాలో అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, బిక్నెల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ, యాదు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు ఇటీవల భారీ వర్షాలకు విరిగిన విద్యుత్ స్తంభాలను తిరిగి కొత్తవి ఏర్పాటు చేసేందుకు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో రాంపూర్ గ్రామ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ స్తంభాలను గ్రామానికి తీసుకెళ్లారు. అయితే మార్గమధ్యంలో సిద్దాపూర్ గ్రామం వద్ద ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపుతప్పడంతో బోల్తా కొట్టింది. దాంతో బాలాజీ ( 35 ), యాదు ( 30 )లు అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు బోధన్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



### ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని 36 వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గురువారం నిజామాబాద్ జిల్లా అదనప కలెక్టర్ అంకిత్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు వార్డులో ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన వాటికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వివిధ దశలలో ఉన్న ఇండ్లకు ప్రభుత్వం అందించే డబ్బులను వెంటనే చెల్లించాలని, నిర్మాణం పూర్తికాని ఇళ్లను సైతం వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే వార్డులో అధికారులు ఏ మేరకు పన్నులను వసూలు చేస్తున్నారో ఆరా తీశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏఈ, సిబ్బంది ఉన్నారు.

### గౌడ సంఘం అధ్యక్షుడిగా గున్నల రమేష్ గౌడ్



ముస్తాబాద్ సెప్టెంబర్ 11
( జనం సాక్షి):
ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికల నిర్వహించారు ఈ నూతన అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గున్నాల గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గున్నాల శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు ఈ సందర్బంగా అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ గౌడ సంఘం కుల సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . రెండవసారి అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు గౌడ సంఘాని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తాను మీయొక్క సాయం సహకారాలు అందించాలని గౌడ సంఘ సభ్యులను కోరారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



ముత్తారం సెప్టెంబర్ 11(జనంసాక్షి)
ముత్తారం మండలంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గురువారం రోజున పర్యటించారు. మంత్రి పర్యటనలో భాగంగా ధర్యాపూర్ గ్రామంలో పోతారం,ధర్యాపూర్ గ్రామాలకు సంబంధించిన 2కోట్ల 80 లక్షల రూపాయల వేయంతో విద్యుత్ సబ్స్టేషన్ లను,పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగామండల కేంద్రం లో తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ ఐ టెక్నాలజీతో కంప్యూటర్ కార్యాలయంను సందర్శించి విద్యార్థితో ఏ ఐ టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు అడవిశ్రీరాంపూర్ ఏర్పాటు చేసిన ఏ ఐ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.ముత్తారం మండల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఐ ద్వారా భావితరాలకు విజ్ఞాన నిలయంగా గ్రామీణ ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మన జిల్లా పరిధిలో ఉన్నత




పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏఐ%ఏ% టి ఫైబర్ అనేక విద్య నైపుణ్యంలో ముందుకు సాగాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా టి ఫైబర్ తో చెడు అలవాట్లకు వెళ్లకుండా పై చదువుల కోసం వినియోగించుకోవాలని అన్నారు. ప్రపంచ స్థాయిలో గ్రామ మేధవులుగా నిలవాలని సూచించారు.అదేవిధంగా రైతులు ఇబ్బందులు ఎదురుకోవద్దనే ఉద్దేశ్యంతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ అధికారులు, ఆర్.డి.ఓ.సురేష్, తహసీల్దార్ మధుమోహన్, ఎంపీడీవో సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొద్ద బాలాజీ,పి ఏ సి ఎస్ చైర్మన్ యాదగిరి రావు, ఏ ఎం సి చైర్మన్ వైనాల రాజు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, గాధం శ్రీనివాస్, అల్లం కుమార్ కోల విజయ్, గోవిందుల పద్మ, తోపాటు,అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణిలో ఫిర్యాదు.. సమస్యను పరిష్కరించిన అధికారులు, నాయకులు

పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండలంలోని జగన్నాథ్ పల్లి తండాలో రోడ్డు సమస్యపై ఇటీవల ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గురువారం డిఎల్పిఓ వెంకట సత్యనారాయణ, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు పరిశీలించారు. రోడ్డు సమస్యపై స్థానికులతో మాట్లాడి ఇరువర్గాలకు సంబంధించిన స్థలం నుంచి 12 ఫీట్ల రోడ్డు కొరకు స్థలాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ అంజయ్య, డిఎల్పిఓ అసిస్టెంట్ జ్యోతిరాజ్, కార్యదర్శి బాలరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు మోహన్, నాగిరెడ్డి, శ్యామప్ప పటేల్, మల్లప్ప పటేల్, సంజీవ్, విట్టల్, గ్రామస్తులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లాలో 'మెటా ఫండ్' పేరిట భారీ మోసం, నలుగురు నిందితులు అరెస్ట్

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11(జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లాలో 'మెటా ఫండ్' అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు రూ.54,65,000 (యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీరామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, కరీంనగర్ పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు




తరలించారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు. అతన్ని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ తెలియజేసింది.సాధారణ ప్రజలు ఇటువంటి 'మూడు రెట్లు లాభం', ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకొనుటలో కృషి చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఆర్.ప్రకాష్, ఎస్సైలు తోట తిరుపతి, నేరేళ్ళ రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫా లను పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



# కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి

పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా కూడలి వద్ద గల కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటు చేయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి పెద్దపల్లి ఎమ్మెల్యేకు గురువారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 1072 లో జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతులను ఇప్పించాలని శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావును కోరారు. అలాగే వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. త్వరలోనే అనుమతులు పొంది జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేస్తామని సన్నీ, రవి తెలిపారు.



# గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం

పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, లక్ష్యసాధన పట్ల అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ – రజనీ దేవి దంపతులు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ప్రముఖ సైకాలజిస్ట్, ట్రాన్స్ఫర్మేషనల్ కోచ్ తిరునగరి శ్రీహరి, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మాధం మహిపాల్, మోటివేషనల్ స్పీకర్ బి. నరహరి నాయక్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం మోటివేటర్స్ తమ ప్రసంగంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే కలలు కనేందుకు భయపడకూడదు. కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత ఉంటే ఏదైనా సాధ్యం. ప్రతి చిన్న అడుగు ఒక పెద్ద విజయానికి దారితీస్తుంది. ఎప్పుడూ వైఫల్యాన్ని చూసి భయపడకూడదు. వైఫల్యం విజయానికి తొలి మెట్టుగా భావిస్తే విజయం మీ సొంతమౌతుందని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వమే మనలని జీవితంలో ఇంకా గొప్పగా రాణించేలా ఉపకరిస్తుందని అన్నారు. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు, మంచి మంచి విషయాలను తు. చ. తప్పకుండా పాటిస్తూ ఏకాగ్రతతో చదివితే మీ మీ లక్ష్యాలను చేరుకోవడం చాలా సులభం అవుతుంది అన్నారు. విద్యార్థులకు జీవితంలో పట్టుదల, లక్ష్యం, కృషి, నైతిక విలువలు ఎంత ముఖ్యమో సవివరంగా తెలియజేశారు. ప్రపంచ స్థాయిలో విజయవంతులైన వ్యక్తుల ఉదాహరణలు చెబుతూ, విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, దేశ నిర్మాతలు అవుతారు. కాబట్టి చిన్న వయసులోనే సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని వారు విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉదయం గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు, మధ్యాహ్నం గాయత్రి జూనియర్, డిగ్రీ అండ్ పీజీ విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మానసిక పరివర్తన కలిగేలా గొప్ప సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విషయాలను ఆసక్తిగా వింటూ, సందేహాలు అడుగుతూ మోటివేటర్ల సమాధానాలతో ప్రేరణ పొందారు. ఈ ప్రేరణాత్మక వాతావరణంలో విద్యార్థులు ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పొందారు.అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తున్నామని, విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం, స్ఫూర్తి కూడా కావాలి. అందుకే విద్యార్థుల కోసం మేము తరచుగా మోటివేటర్ల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని తెలిపి, గొప్ప సందేశాన్ని ఇచ్చిన మోటివేటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె. రవీందర్, పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్డీవో

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని గల ప్రాథమిక పాఠశాలలో నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శరవేగంగా కొనసాగుతుండగా గురువారం సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. వారం రోజుల క్రితం పాఠశాల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు. గతంలో నిర్మాణం చేసి అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా పనికి సంబంధించిన ఇటుకలు, సిమెంటు, ఇసుక అన్ని రకాల సామాగ్రిని పాఠశాలకు తరలించి శరవేగంతో పూర్తిస్థాయిలో ఉపయోగపడేటట్టు పాఠశాల నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. పాఠశాలలో నీటి కొరత ఉందని 1.5 బోర్ మోటార్ తక్షణం పాఠశాలకు అందించి పిల్లలకు త్రాగునీటిని అందించారు. సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు వెంట ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ సుజాత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్‌లు పాల్గొన్నారు.

# యూరియా కోసం ప్రధాన రహదారిపై ధర్నా

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పరిధిలోని కామారెడ్డి – సిరిసిల్ల ప్రధాన రహదారిపై తిమ్మాపూర్ గ్రామ రైతులు యూరియా పంపిణి చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్ మాట్లాడుతూ రైతులు యూరియా దొరుకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందరితో కలిసి బిఆర్ఎస్ నాయకులము రైతులకు మద్దతు తెలిపి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు. రైతులందరు అన్నోమో రామచంద్ర అంటూ మెరపెట్టుకుంటున్న పరిస్థితి కనపడుతుందన్నారు. నాటు వేసి రెండు నెలలు అయిన ఇప్పటి వరకు కూడా యూరియా చల్లని రైతులు కన్నీటి గాద కారుస్తున్న సందర్భం కనపడుతుందన్నారు. రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక దొడ్డిదారిన అబద్దపు మాటలతోటి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఇచ్చిన మాట ఏ ఒక్కటి కూడా నిలబెట్టుకోలేక ఏ రంగాన్ని కూడా సంతృప్తి పరచకుండా రైతంగానికి పెద్ద దెబ్బ తీసుకువచ్చారన్నారు. యూరియా ఇవ్వాలని అడిగితే కేంద్రంపై నెట్టివేయడం జరుగుతుందన్నారు. జూన్, జూలై నెలలో కేంద్రానికి రైతులకు సరిపడా యూరియా కోసం ఆర్డర్ పంపితే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైన రైతుల యొక్క బాధను గమనించి యూరియాను తెప్పించి సరఫర చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

# న్యాయ పరమైన చట్టాలు మరియు వాటి ప్రాముఖ్యత పైన అవగాహన సదస్సు




**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**

పెద్దపల్లి కలెక్టరేట్ లోని సెమినార్ హాల్లో గురువారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు మహిళ చట్టాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి శ్రీ పి. వేణు గోపాల్ అధ్యక్షత వహిస్తూ నేటి సమాజంలో మహిళపై జరుగుతున్న హింసల పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ సంస్థ సెక్రటరీ కె. స్వప్న రాణి విచ్చేసి మహిళ చట్టాలు, పిల్లల సంరక్షణ, బాలల హక్కులు మరియు న్యాయ సంబంధిత పరిష్కారాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆర్. ఝాన్సీ, అసిస్టెంట్ లీగల్ హెడ్ సంకీర్తన, ఎల్.సి. పి.ఓ వి. రజిత, అంగన్వాడీ టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం బృందం పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి విద్యా శిక్షణా కార్యక్రమం లో తెలంగాణ సంస్కృతి పోతరాజు వేశధారణలో అలరించిన తొంబర్రావుపేట ఉపాధ్యాయుడు

**మేడిపెల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి):** రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయ్ పూర్ లోని జాతీయ సంస్కృతిక వనరులు మరియు శిక్షణా సంస్థలో జరుగుతున్న జాతీయ స్థాయి విద్యా శిక్షణా ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం చరిత్ర, వారసత్వ సంపద, కళలు,పండుగలు %ు% సంస్కృతిపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి- నృత్య కళల ప్రదర్శన లో ఆహూతులను అలరించిన తెలంగాణ ఉపాధ్యాయ బృందం.జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా బోధనను ఆసక్తిగా మార్చుటకు విద్యలో పప్పెట్రి/బొమ్మల పాత్ర అనే అంశము పైన ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 10 వరకు 15 రోజుల పాటు, రాజస్థాన్ రాష్ట్రం, ఉదయ్ పూర్ లో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గల జాతీయ సంస్కృతిక వనరులు మరియు శిక్షణా సంస్థ లో దేశవ్యాప్తంగా గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు విద్యా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదమూడు రాష్ట్రాలకు చెందిన తొంభై మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మన తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ బోధనా పద్ధతుల విభాగం (బెస్ట్ ప్రాక్టీసెస్) లో జగిత్యాల జిల్లా, మేడిపల్లి మండలం,తొంబర్రావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జయంత్ కుమార్ తో పాటు వివిధ జిల్లాలు నుండి ఎంపికైన గాజుల వెంకటేష్(నాగర్ కర్నూల్ జిల్లా) రఘురాం(నాగర్ కర్నూల్ జిల్లా), ఈశ్వర్ (వనపర్తి జిల్లా), నవీన్ రెడ్డి, (నల్లగొండ జిల్లా), అంజనీ(హన్మకొండ



జిల్లా), ఎల్లన్న (నిర్మల్ జిల్లా), నిఖత్ ఫాతిమా (పెద్దపల్లి జిల్లా), సౌజన్య(కామారెడ్డి జిల్లా),రమేష్ (వికారాబాద్ జిల్లా)ల ఉపాధ్యాయులు పది మంది మన రాష్ట్రం తరపున ఈ శిక్షణలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం చరిత్ర, వారసత్వ సంపద, కళలు, సంస్కృతి మరియు విద్యాభివృద్ధి పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి, నృత్య కళల ప్రదర్శన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వైభవంగా నిర్వహించుకునే బోనాల పండగ ప్రదర్శనలో భాగంగా పోతురాజు వేషధారణలో తొంబర్రావుపేట ఉపాధ్యాయుడు జయంత్ అందరినీ అలరించడమే కాకుండా అధికారుల మన్ననలు అందుకున్నారు.రాణి రుద్రమ దేవి వేషధారణలో అంజనీ, వివిధ వృత్తుల గురించి పల్లె పాట, బతుకమ్మ, బోణాలు గురించి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ ఉపాధ్యాయులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారుల సమావేశంలో బెస్ట్ టీచింగ్ ప్రాక్టీసెస్/ ఉత్తమ బోధనా పద్ధతుల పైన చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా ఎంపిక కావడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాలలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా పద్ధతులను, వినూత్న కార్యక్రమాలను, భోధనోపకరణాలతో మరియు ఐసిటి టూల్స్ ఉపయోగించి కృత్యాధార పద్దతిలో అర్థవంతమైన బోధన, కృత్రిమ మేధ/ఏఐ తో డిజిటల్ తరగతులు, 5వ తరగతి గురుకుల ప్రవేశాలకు ప్రత్యేక తరగతులు, ఆన్లైన్ తరగతులు నిర్వహించడం, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక తరగతుల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సులభంగా ఇంగ్లీష్ మాట్లాడటం, కంప్యూటర్ విద్య, ప్రత్యేక దినోత్సవాలు, పాఠశాలకు వనరులను సమకూర్చడంలో దాతలు, తల్లిదండ్రుల సహకారం, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కల్పించడం, విద్యార్థుల సంఖ్యను పెంచడం, మొ.న అన్ని అంశాలను జాతీయ స్థాయి వేదికపైన వివరించారు. అదేవిధంగా ఈ శిక్షణలో బోధనను ఆసక్తిగా మార్చుటకు పప్పెట్రీ/బొమ్మల పాత్ర, మెలకువలు, బోధనా పద్ధతుల గురించి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి సి ఆర్ఉ టి,దయపూర్ రీజినల్ అధికారి అభిక్ సర్కార్, శిక్షణ పర్యవేక్షకులు హితేష్ పనేరి పాల్గొని తెలంగాణ ప్రదర్శనను అభినందించారు, పదిహేను రోజుల శిక్షణలో పాల్గొని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యోగ్యతా పత్రాలను అందించారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ గెలుపు పట్ల బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి కుమార్ హర్షం



**హుజురాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** భారతదేశ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల బీజేపీ సీనియర్ నాయకులు, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులుగా, గవర్నర్ గా, ఇతర పదవులు ద్వారా సేవలు అందించి అపార అనుభవం కలిగిన రాధాకృష్ణ భారత దేశ ప్రగతికి ఎంతో గానో దోహదపడతారని అన్నారు. ఆయన విజయం దేశ ప్రజాస్వామ్యతత్వానికి, రాజ్యాంగ సంస్థల బలానికి మరోసారి ఋజువుగా నిలిచిందని, రాబోయే వారి పదవీకాలం విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. నేడు 17వ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సీపీ రాధాకృష్ణన్ కు అభినందనలు తెలిపారు. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి సత్తా చాటబోతుందని కాశెట్టి కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల్లో పద్మశాలి జిల్లా కమిటీకి సహకరించాలి



**ఆర్మూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** నిజామాబాద్ పద్మశాలి సంఘ హాస్టల్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా పోటీచేస్తున్న కొండి రమేష్,ఉపాధ్యక్షులుగా పోటీచేస్తున్న కూరపాటి రమేష్ వారి కార్యవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.ఈ సందర్భంగా కమిటీని గెలిపించే విధంగా అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుకు వేయాలని ఈరావత్రి రాజశేఖర్ ను కోరారు.పద్మశాలి బాంధవులచే మరిన్ని ఓట్లు పడేలా సహాయ సహకారాలు ఉండాలన్నారు. పోటీ చేస్తున్న కార్యవర్గం పద్మశాలి వంశవృక్షం క్యాలెండర్ ను బహుకరించారు. ఫౌండేషన్ సభ్యులు కొండి రామచందర్ తదితరులు ఉన్నారు.



## అటవీ అమరవీరులకు జోహార్లు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలోలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## అటవివశాఖ సిబ్బంది అధైర్య పడవద్దు

### ఘనంగా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** జిల్లా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జిల్లా ఆటవిశాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారిణి భోగ నికిత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీశాఖ అమరవీరుల సంరక్షణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.సిబ్బంది ఎవరు కూడా అధైర్య పడవద్దని ఏవైనా సమస్యలు ఎదురైతే సమిష్టిగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ డివిజన్ అధికారి రామకృష్ణ బాన్స్వాడ అడవి డివిజన్ అధికారి సునీత,జిల్లా రేంజ్ అధికారులు హబీబ్,రమేష్, వాసుదేవ్, చరణ్ తేజ, హిమచందన, రవికుమార్, సంతోష్, జె ఎఫ్ ఓ జిల్లా అధ్యక్షులు సుల్తానా జిల్లా అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామపంచాయతీని ప్రారంభించిన జువ్వడి నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య..

మల్లాపూర్ సెప్టెంబర్11 (జనం సాక్షి) మండలంలోని సిరిపురం గ్రామంలో నూతన పంచాయతీ భవన ప్రారంభోత్సవం ను కోరుట్ల నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువాడి నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జువ్వాడ రావు చేతుల. సీఎంఆర్ చెక్కులు 17. మంది(6.42) లబ్ధిదారులకు ఆరు లక్షల 42 వేల రూపాయలు మీదుగా పంపిణీ చేశారు.గ్రామంలో కిచెన్ షెడ్ ( ఐదు లక్షలు) ప్రైమరీ స్కూల్లో నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ సేల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ బద్దము నర్సారెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,ఏం సి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్ పెంట శ్రీనివాస్ నాగార్జున రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి గడ్డం లక్పతి రెడ్డి బద్ధం శేఖర్ రెడ్డి కోట సత్యం తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

